CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 91 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | ఆదివారం 7 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 91 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SUN 7 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?... సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?

## సీఎం చంద్రబాబు ఫైర్

- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" ద
అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

### నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. "ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

### రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సతాలీతాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వఛరేదంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

## సినిమాలు, ఓటీటీ సిరీస్ లు...
## గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు

- ఎకో టూరిజం, ఉద్యాన పంటల ద్వారా ఉపాధి కల్పనకు సూచన
- ఉపాధి హామీ పథకంతో ఉద్యాన పంటల అనుసంధానం
- ఏజెన్సీలో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించాలని దిశానిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల ఆదాయ మార్గాలను పెంచే దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కానారేన్స్ నిర్వహించిన ఆయన,

వివరాలు 2లో..

## అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం
### ఎయిర్‌లైన్స్‌కు మంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరిక




- ఇండిగో విమాన సర్వీసులు డౌన్
- ఇదే అదనుగా ఛార్జీలు పెంచేసిన ఇతర ఎయిర్ లైన్స్ సంస్థలు
- హెచ్చరిక ప్రకటన జారీ చేసిన కేంద్రం

వివరాలు 2లో..

## ఆ పరిస్థితులే హసీనాను ఇక్కడికి తీసుకొచ్చాయి



- భారత్‌లో షేక్ హసీనా ఉండటం ఆమె వ్యక్తిగత నిర్ణయమన్న జైశంకర్
- ప్రత్యేక పరిస్థితుల వల్లే ఆమె భారత్‌కు వచ్చారని వెల్లడి
- గతేడాది బంగ్లాదేశ్‌లో హింస తర్వాత భారత్ చేరుకున్న హసీనా

వివరాలు 2లో..

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?

- జగన్ మాఫియా నాయకుడే కానీ, రాజకీయ నాయకుడు కాలేడన్న ఆనం
- పాల చుక్క లేకుండా నెయ్యి తయారుచేశారని ఎద్దేవా
- తిరుమల ప్రక్షాళనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఒక మాఫియా నాయకుడే తప్ప, ఎప్పటికీ రాజకీయ నాయకుడు కాలేరని తీవ్రంగా దుయ్యబట్టారు.

వివరాలు 2లో..

## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



**పెన్ పవర్ డెస్క్:**బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల

వివరాలు 2లో..

## ఇండియా కూటమి వెంటిలేటర్ పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**'ఇండియా' కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన ప్రశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..




## ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు
### కేంద్రం కొత్తగా నిర్ణయించిన టికెట్ రేట్లు ఇవే!

- రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- విమాన టికెట్లపై గరిష' ధరల పరిమితి విధిస్తూ కీలక ఆదేశాలు
- దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 వరకు గరిష' ఛార్జీల నిర్ణయం
- అధిక డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచన

వివరాలు 2లో..

## ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

- రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం
- పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ
- ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ
- ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు.

వివరాలు 2లో..



## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్



- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్ట్రైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి
- ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజా.. పాయల్.. ఇంకెవరు భయ్యా?

తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతట్టుతప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.

**సీఎంపై ప్రశంసలు...**

మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడమే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

**జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు...**

తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

# 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?

- మొదటి పేజి తరువాయి

తిరుమల శ్రీవారి సొమ్మును కూడా దోచుకున్నారని, దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ ప్రవర్తన ఉందని ఆయన మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. తిరుమల పరకామణిలో కేవలం 9 నోట్లు దొంగిలించిన కేసులో రూ. 14 కోట్లకు ఎలా రాజీ కుదిర్చారని జగన్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను వైసీపీ నేతల పేర్ల మీద రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. వీడియో సాక్ష్యాలున్నా దీన్ని చిన్న దొంగతనమని జగన్ కొట్టిపారేయడం విడ్డూరంగా ఉందన్నారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని, ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా విమర్శించారు.

వైసీపీ హయాంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కూడా ఆనం ప్రస్తావించారు. ఒక్క చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేయడం ప్రపంచంలోనే 9వ వింత అని ఎద్దేవా చేశారు. ఈ కల్తీ నెయ్యికి టెండర్లు పిలిచి, కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ వ్యవహారాన్ని గుర్తించి చర్యలు తీసుకుందని తెలిపారు. ఐదేళ్ల పాలనలో జగన్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని డ్రగ్స్, లిక్కర్, భూ మాఫియాలను పెంచి పోషించారని ఆనం ఆరోపించారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమని విమర్శించారు. ప్రజలను, రాష్ట్రాన్ని దోచుకుని చివరికి దేవుడిని కూడా వదల్లేదని, ఇప్పటికైనా జగన్ స్వామివారికి క్షమాపణ చెప్పాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగిస్తామని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం

ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో... కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు.

**కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటన**

ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను ఉపయోగించాలని నిర?యించింది. ఇందులో భాగంగా, ప్రభావితమైన అన్ని మార్గాల్లో విమాన ఛార్జీలు న్యాయబద్ధంగా, సహేతుకంగా ఉండేలా చూడటానికి కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది.

ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది.

టికెట్ ధరలపై ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట పరిమితులను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. పరిస్థితి పూర్తిగా చక్కబడేంత వరకు ఈ ధరల నియంత్రణ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్కెట్‌లో ధరల క్రమశిక్షణను కాపాడటం, కష్టాల్లో ఉన్న ప్రయాణికులను దోపిడీ నుంచి రక్షించడం ఈ నిర?యం యొక్క ముఖ్య ఉద్దేశం.

అత్యవసరంగా ప్రయాణించాల్సిన వృద్ధులు, విద్యార్థులు, రోగులు వంటి వారు ఈ సమయంలో అధిక ఛార్జీల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర?యంతో ప్రయాణికులకు భారీ ఊరట లభించనుంది.

# సినిమాలు, ఓటీటీ సిరీస్ లు...

## గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. గిరిజన అభివృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వాటి తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గిరిజనుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని పవన్ తెలిపారు. అదేవిధంగా, ఏజెన్సీలోని జలపాతాలు, అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఎకో టూరిజం ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూరుతుందని, ఏజెన్సీలో ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో సినిమా, ఓటీటీ ప్రాజెక్టుల షూటింగ్‌లను ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించవచ్చని తెలిపారు. గంజాయి సాగు నిర్మూలన అంశంపై కూడా సమీక్షించిన పవన్, గిరిజనులు ఆ వైపు వెళ్లకుండా వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రతి నెలా నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారుల సమన్వయంతో గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసులకు అంతరాయం కలగడంతో విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ, విమాన ఛార్జీలపై గరిష‘ ధరల పరిమితి విధిస్తూ శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఇండిగో విమాన సర్వీసులు పెద్ద ఎత్తున రద్దు కావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదే అదనుగా కొన్ని విమానయాన సంస్థలు టికెట్ల ధరలను అమాంతం పెంచేశాయి. సాధారణంగా రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య ఉండే ఢిల్లీ-బెంగళూరు టికెట్ ధర ఏకంగా లక్ష రూపాయలకు చేరడంపై కేంద్రం సీరియస్ అయింది. ఈ సంక్షోభ సమయంలో విమానయాన సంస్థలు అవకాశవాదంగా వ్యవహరించకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

**కొత్త నిబంధనల ప్రకారం, ఎకానమీ క్లాస్ టికెట్లకు దూరాన్ని బట్టి గరిష‘ ధరలను ప్రభుత్వం నిర్ణయించింది.**

500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి గరిష‘ ఛార్జీ రూ. 7,500.

500 నుంచి 1,000 కిలోమీటర్ల మధ్య రూ. 12,000.

1,000 నుంచి 1,500 కిలోమీటర్ల మధ్య రూ. 15,000.

1,500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు గరిష‘ంగా రూ. 18,000గా నిర?యించారు.

పరిస్థితి చక్కబడే వరకు లేదా తదుపరి సమీక్ష వరకు ఈ ధరల పరిమితి అమలులో ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్ వెబ్‌సైట్లు, యాప్‌లు, థర్డ్-పార్టీ పోర్టల్స్ సహా అన్ని రకాల బుకింగ్‌లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లో అదనపు వనరులను కేటాయించాలని, అన్ని ధరల శ్రేణుల్లోనూ టికెట్లు అందుబాటులో ఉంచాలని విమానయాన సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది.

# పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- మొదటి పేజి తరువాయి

భూమిని కేటాయించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు.

బీహార్ ప్రభుత్వ నిర?యం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర?యంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరదృష్టికి, సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు

# ఆ పరిస్థితులే హసీనాను ఇక్కడికి తీసుకొచ్చాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఉండటం పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని, ఆమె దేశానికి రావడానికి దారితీసిన 'ప్రత్యేక పరిస్థితులే' ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. జరిగిన హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో జరిగిన భారీ హింసాత్మక ఘటనల నేపథ్యంలో, 15 ఏళ్ల పాటు సాగిన షేక్ హసీనా పాలన ముగిసింది. ఆ సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. కాగా, గతేడాది జరిగిన విద్యార్థి నిరసనలపై ఆమె ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించిందన్న ఆరోపణలతో, 'మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు' పాల్పడ్డారని నిర్ధారిస్తూ ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ గత నెలలో ఆమెకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. నేపథ్యంలో 'ఆమె కోరుకున్నంత కాలం ఇక్కడ ఉండవచ్చా?' అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ఆమె ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చారు. ఆమె భవిష్యత్తు విషయంలో ఆ పరిస్థితులే ఒక ముఖ్యమైన అంశం. అయితే, దీనిపై అంతిమ నిర?యం ఆమెనే తీసుకోవాలి" అని వివరించారు. ఇరు దేశాల సంబంధాలపై మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో విశ్వసనీయమైన ప్రజాస్వామ్య ప్రక్రియ జరగాలన్నదే భారత్ వైఖరి అని జైశంకర్ స్పష్టం చేశారు. "బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పాలకులు గత ఎన్నికల విధానంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎన్నికలే సమస్య అయితే, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే మొదటి ప్రాధాన్యత కావాలి. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ఏర్పడిన ప్రభుత్వం ఇరు దేశాల సంబంధాలపై సమతుల్య దృక్పథంతో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు.

# భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- మొదటి పేజి తరువాయి

మెషిన్ గన్స్ (ఎల్ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. గత ఏడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నామని స్క్వార్ట్జ్ తెలిపారు. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా, తమ సంస్థ రెండో బిడ్డర్ అని తెలిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు.

షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు. విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని

పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమి వెంటిలేటర్ పై ఉంది

- మొదటి పేజి తరువాయి

కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అదుతేంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

* పట్టణంలో విద్యార్థులతో ర్యాలి
* మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం
* గంజాయి గుండాల దాడిలో హత్య చేయబడ్డ పెంచలయ్య మరణం పై లోకేష్ ,పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం సిగ్గుచేటు.
* ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 06.**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా 47 మహా మహాసభలు తాడేపల్లిగూడెం పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం తాలూకా ఆఫీస్ నుంచి ఫ్లైఓవర్ సెంటర్ మీదుగా చుక్క అప్పలస్వామి భవనం ( అపరాల వర్కర్స్ యూనియన్ ఆఫీసు) వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పట్టణంలో ఉన్న అన్ని విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బి గణేష్ అధ్యక్షతన బహిరంగ సభనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామ్మోహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జిల్లాలో విద్యారంగ సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు కూటమి అధికారంలోకి వచ్చిన రెండు రెండు నెలలలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిసామని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆమె ఇచ్చారు అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయిన ఇంకా రూ.6.100 కోట్లు రూపాయలు బకాయి ఉంది. ప్రభుత్వం బకాయి చెల్లించకపోవడంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక వేలకు వెళ్లి కట్టుకోలేక సామాన్య విద్యార్థులు అనేక తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం లో నన్నాయు యూనివర్సిటీ క్యాంపస్ ఉన్నప్పటికీ నామ మాత్రపు పీజీ కోర్సులతో మొక్కుబడిగా మాత్రమే నడుస్తోంది. అన్ని రకాల పీజీ కోర్సులను ఈ క్యాంపస్ లో పెట్టడం ద్వారా జిల్లాలో అనేక మంది పేద విద్యార్థులకు లబ్ధి పొందవచ్చు అని అన్నారు. మెడికల్ సీట్లను అమ్మకాన్ని వ్యతిరేకించిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కాలేజీలనే అమ్మకానికి పెట్టారు . దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థి సంఘం నాయకుల పైన కేసులు పెడతాం, జైల్లో పంపుతామని బెదిరిస్తున్నారు. వారి బెదిరింపులకు ఎస్ఎఫ్ఐ భయపడదు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన జరిగే నష్టాన్ని ప్రజలందరికీ వివరించి వాటిని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అధికారులకు వచ్చిన రెండు నెలలు గంజాయి నిర్మూలస్తానని వాగ్దానం చేసిన పవన్ కళ్యాణ్ , నెల్లూరులో గంజాయి కి వ్యతిరేకంగా పోరాడుతున్న యువ నాయకుడు పెంచలయ్య హత్యపై కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ జిల్లా మహాసభల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం, భవిష్యత్తులో నిర్మించాల్సిన పోరాటాల కోసం చర్చించి తీర్మానాలు చేసి వాటి అమలుకై భవిష్యత్ కాలం అంతా ఉద్యమాల నిర్మిస్తామని అన్నారు.

# ఘనంగా ఘాటీ సెంటర్‌లో అంబేద్కర్ 69వ వర్ధంతి




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 6:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత, గిరిజన, బీసీ, ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగన్నాధపురం ఘాటీ సెంటర్‌లో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగజ్జీవన్ రామ్, విద్యాప్రదాత మల్లాడి సత్యలింగ నాయకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూఅంబేద్కర్ అంతర్జాతీయంగా గౌరవింపబడిన మహానుభావుడు కావడం దేశ ప్రజల అదృష్టమని, ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా బడుగు-బడతల అభ్యున్నతికి చేసిన కృషి స్మరణీయమని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనుకున్న అంబేద్కర్, హిందూ కోడ్ బిల్లుతో మహిళలకు ఆస్తి హక్కులు ఇవ్వాలనిపించినప్పుడు నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్ వ్యతిరేకించడంతో ఆయన న్యాయశాఖ మంత్రిగా రాజీనామా చేసిన విషయం ప్రతి బీసీ సోదరుడు తెలుసుకోవాలని వక్తలు కోరారు.“మాకు హక్కులు కల్పించాలనే రాజీనామా చేసిన అంబేద్కర్‌ను గౌరవించాలా, లేక రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారిని గౌరవించాలా అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి” అని వ్యాఖ్యా నించారు.కార్యక్రమంలో భాగంగా సంఘ ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, గౌరవ సలహాదారులు వరిపిల్లి శివాజీ గణేష్ లను సంఘ సభ్యులు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు భద్రం మాస్టారు, సాపే సుధాకర్, కుందేటి మోజేష్ కుమార్, ఆవుపాటి ఉమాశంకర్, చేబ్రోలు రాఘవులు, కొండేపూడి రవి, బొడ్డపాటి ప్రసాద్, బోనగిరి బాలభద్రరావు, ఆటో యూనియన్ సభ్యులు కొముకూరు నాగేశ్వరరావు, పలేటి కృపానందం, మోర్త కొటారి యజమాని మధు, పొదరాడ ఆనందు, కుంతీదేవి పేట పి. సుధాకర్, పి. సుబ్బారావు, పి. ప్రసాద్, బి. నాగరాజు, ఎం. భీమరాజు, ఎం. సుజాత, పి. నాని, పి. దుర్గారావు, జి. సత్యనారాయణ, డి. లలిత, డి. ధనకోటి, మోచి కుల పెద్దలు బి. పోతురాజు, కే. ప్రసాద్, కే. పద్మనాభం, కే. శ్రీనివాసరావు మరియు పలు వృద్ధులు, యువకులు పాల్గొన్నారు.

# భూపాలపట్నంలో వ్యక్తి దారుణ హత్య.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 6:** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో దారుణ హత్య శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కిర్లంపూడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం భూపాలపట్నం గ్రామానికి చెందిన కాకర అప్పారావు (55) శుక్రవారం రాత్రి హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న జగ్గంపేట సర్కిల్ వై ఆర్ కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ ఐ, జి సతీష్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు.శనివారం ఉదయం డాగ్ స్క్వాడ్ తో పాటు, వేలిముద్ర నిపుణలను రప్పించి విచారణ వేగవంతం చేసారు. మృతుడు బంధువులు, సోదరుడు కాకర రాజేష్ అదే గ్రామానికి చెందిన కూళ్ల రాజబాబు పాత కక్షలు కారణంగా హత్య చేసాడని పోలీసులకు పిర్యాదు చేసాడు.దీంతో హత్య కేసుగా నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నారు. రాజేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కిర్లంపూడి ఎస్ ఐ, జి సతీష్ కేసు నమోదు చేయగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై ఆర్ కె శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 6:**ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.దళిత కులంలో పుట్టి ఎన్నో ఆటుపోట్లకు తట్టుకొని ఆయన విద్యను అభ్యసించిన విధానాన్ని పలువురు అభినందించారు.రాజ్యాంగ నిర్మాతగా నిమ్న జాతుల ఉద్ధరణకై ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.దేశం కోసం ప్రజల కోసం తన ప్రాణాలను లెక్క చేయకుండా పదవిని తౄణప్రాయంగా విడిచిపెట్టేయడానికి చూస్తుంటే ఆయన ఎంత గొప్ప మహానుభావులో అవగతం అవుతుందన్నారు.జాతీయ బ్యాంకుల రూపకర్తగా కార్మిక హక్కుల ఉద్యమ నేతగా మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడుగా సేవలు అందించారన్నారు.ఇటువంటి మహోన్నతమైన వ్యక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారుబాల్యం నుండి పేదరికంతో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయలేదని ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నో ఉన్నత పదవులను పొందారన్నారు.అటువంటి మహానుభావుడు మరణించినప్పటికీ మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ యువజన సేవా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆయన అభిమానులు,దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిజిహెచ్ కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి

* రోగులను పరామర్శించిన మంత్రి సుభాష్

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,డిసెంబర్ 6:**కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్) లో కార్డియాలజిస్ట్ నియామకం త్వరితగతిన జరిగేలా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం ఆయన ఆసుపత్రిని సందర్శించి పలువురు రోగులను పరామర్శించారు.కార్డియాలజీ, జనరల్ సర్జరీ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్న మంత్రి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,సిబ్బంది లభ్యతపై సూపరింటెండెంట్ ఎస్. లావణ్య కుమారి నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో లో హృదయ రోగ నిపుణుల కొరత తీవ్రంగా ఉందని, ఇటీవల పనిచేసిన కార్డియాలజిస్ట్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో సమస్య మరింత పెరిగిందని వైద్య సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అత్యవసర హృదయ చికిత్స కోసం ప్రత్యేక నిపుణులు అవసరమని కోరారు. ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ“కార్డియాలజిస్ట్ నియామకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి విషయం తీసుకెళ్లి, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాను” అని హామీ ఇచ్చారు.ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు సేవలు అందిస్తున్న కాకినాడ జిజిహెచ్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని తెలిపారు.తరువాత కార్డియాలజీ ఐసీయూలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు కుటుంబ సభ్యులను, అలాగే సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న పి. గన్నవరంకు చెందిన జర్నలిస్ట్ విత్తనాల నాగ కిషోర్ ను మంత్రి సుభాష్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, ఆసుపత్రి పరిపాలనాధికారి ఎం. శ్రీధర్, సిఎస్ఆర్ఎంఒ కోమలి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, వి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదుటవాడి కష్టం తీర్చడంలోనే నాకు ఆనందం ఉంది

* బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు
* క్రిస్మస్ సందర్భంగా 600 మంది క్రైస్తవ మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ



**గోకవరం, పెన్ పవర్,నవంబర్ 06:** ఎదుటవాడి కష్టం తీర్చడంలోనే తనకు ఆనందం ఉంటుందని, దళితులు, పేదలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ దళిత యువత క్రిస్మస్ వేడుకలో భాగంగా కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం పాత అంబేద్కర్, న్యూ అంబేద్కర్ కాలనీలో క్రైస్తవ మహిళలకు శనివారం ఉచితంగా పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తొలిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ ప్రజలు ఆయనకు బాణసంచా కాల్పులతో, అడుగడుగునా పూలు జల్లుతూ, మహిళలు హరతులు పట్టి, భారీ గజా మాలతో ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. న్యూ అంబేద్కర్ కాలనీ వద్ద జరిగిన క్రిస్మస్ వేడుకలో కంబాల శ్రీనివాసరావు పాల్గొని, క్యాండిల్స్ వెలిగించారు. పాత అంబేద్కర్, న్యూ అంబేద్కర్ కాలనీలో 600 మంది క్రైస్తవ మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కులమతా, రాజకీయాలకు అతీతంగా దళితులకు, పేదలకు తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. మొదట మనం మనుషులమని, తర్వాతే కులమతాలు అన్నారు. భారతీయులందరూ కలిసికట్టుగా అన్నదమ్ములులా జీవించాలని కోరారు. ఎవరికి నచ్చిన దేవుళ్ళను వారు పూజించుకోవచ్చు అని, ఇతరులను విమర్శించడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. తాను చేసే సేవా కార్యక్రమాలు ఎక్కువ దళితులు, పేదల కోసమే చేస్తున్నానని, తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే హిందువుల పార్టీ కాదని, భారతీయుల పార్టీ అన్నారు. ఇందులో అన్ని మతాలు, కులాలు ఉన్నాయన్నారు. తనకు అందరు సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, కర్రి మణికంఠ, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, మండే గౌతమ్, అంబటి శ్రీను, గనిరాజు, తుమ్మల బుజ్జి, దుర్గారావు, దార శ్రీను, మందపాటి సతీష్, పిల్లి హర్ష, కేబుల్ రాజు, వెంకన్న, అభి, వీరబాబు, చందు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మరణమే లేని మహనీయులు తరతరాలకు ఆదర్శం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సిద్ధాంత ప్రచారకులు నీలపల్లి అప్పారావు ఆధ్వర్యంలో జగ్గంపేట స్థానిక పాత బాలుర వసతి గృహంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశ పౌరులు అందరి కొరకు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిదన్నారు. యువత ఆయన రచించిన రాజ్యాంగాన్ని చదివి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. అంబేద్కర్ అంటే సామాన్యమైన వ్యక్తి కాదు శక్తి అని, అంబేద్కర్ ను ఎవరు ఏరకంగానూ కించపరిచే విధంగా ఉండకూడదన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అంబేద్కర్ మరణించేటప్పుడు కూడా గుండెలపై పుస్తకం ఉండడం విశేషంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ సీనియర్ దళిత నేతలు మోర్త తాతారావు, గోరింట అప్పలరాజు, ముప్పిడి నాని, మట్టాడి రవికుమార్, ఏలేటి శోభన్ బాబు, మూర నాగు, సైనం మోషే, గొల్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా కొనసాగుతున్న ఖరీఫ్ దాన్యం కొనుగోళ్ళు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:**తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోళ్ళు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శనివారం తెలిపారు.ఇంత వరకు జిల్లాలో 35,391 మంది రైతుల నుంచి 2,63,423.160 మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ధాన్యం విలువ రూ.601.79 కోట్లు కాగా, రూ.540.08 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. 212 ఆర్ఎస్కేలు ఉండగా, 208 కేంద్రాలు ప్రారంభించా మన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కొరకు 49,138 ఎఫ్‌టీవోలు సృష్టించగా, 43,681 ఎఫ్‌టీవోల ద్వారా చెల్లింపులు పూర్తయ్యాయని, 5,457 ఎఫ్‌టీవోల చెల్లింపుల చర్యలు పురోగతిలో ఉన్నయాన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యం

* భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్06:** అసమానతలు లేని సమాజ నిర్మాణమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత లక్ష్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం నల్లవంతెన వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆనందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు,డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, కూటమి నాయకులు తిక్కిరెడ్డి నేతాజీ,ఆర్డీఎస్ ప్రసాద్,కంకిపాటి గోపి,నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ,ఆశెట్టి ఆదిబాబు, లింగోలు పండు,పిండి రాజా,జంగా అబ్బాయివెంకన్న,వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు...

## కామనగరువు పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ 69వ వర్ధంతి



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 06:** కామనగరువు పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని,న్యాయం–స్వేచ్ఛ%– – సమానత్వం ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెండు గంగాభవాని,వార్డు సభ్యులు, నాయకులు,కార్యదర్శి రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు,జేవీబీసీ పి ఆదినారాయణ,పంచాయతీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది,గ్రామప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మార్సీలో కీర్తిశేషులు తాతబ్బాయి దొర సంతాప సభ



**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 7:** వై.రామవరం లో మండల విద్య వనరుల కేంద్రం( ఎం.ఆర్.సి)లో కీర్తిశేషులు కె. తాతబ్బాయి దొర సంతాప సభ ఘనంగా నిర్వహించారు.

మండలానికి క్రీస్తు శేషులు తాత అబ్బాయి దొర చేసిన సేవలను పలు ఉపాధ్యాయులు కొనియాడారు. తాతబ్బాయి దొర తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.మండల ఉపాధ్యాయ బృందం వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా లక్ష తొమ్మిది వేల రూపాయలు ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు ద్వారా ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వై. రామవరం ఎంఈఓ 2 ఎం జోగేశ్వరరావు, రాజోవమ్మంగి ఎంఈఓ సత్యనారాయణ దొర, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 6 :** పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11మంది లబ్ధిదారులకు గాను 11.76 లక్షలు విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, పోలవరం, కొయ్యలగూడెం జనసేన మండల అధ్యక్షు లు పసుపులేటి రాము, గుణపర్తి చిన్ని, తోట రవి నాయకులు సాయిబాబా, కన్నయ్య, శ్రీకాంత్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఫ్యామిలీస్ క్రిస్టమస్ వేడుకలు




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 6:** తోటివారిపట్ల ప్రేమ ,శాంతి పరస్పర సహకార భావాలు కలిగి ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు. శుక్రవారం రాత్రి కనకాపురం గ్రామంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో పాస్టర్ల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పాస్టర్లు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ సేవలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలరాజు హామీ ఇచ్చారు. క్రిస్మస్ గీతాలతో కార్యక్రమం సందడిగా చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ ప్రతినిధులు పాస్టర్లు బి ఎజ్రా శాస్త్రి, జ్యోతి బాబు ,నక్క శ్రీనివాస్ ,తాటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక సంస్థల ఆస్తులను పరిరక్షించాలి

* అనాధలకు అండగా నిలవాలి
* త్వరలో ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు
* శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** నగరంలో ధార్మిక సంస్థల పరిరక్షించడంలో భాగంగా ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులను తోపాటు దాతల ఆశయాలైన వృద్ధులకు, అనాధలకు అండగా నిలవాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ రావు చైర్మన్ గా నియమించిన శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. సమాజం అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆశించిన విధంగా సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష?, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై. శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరక్టర్లు మిస్కా జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, మన్నే రాజా, జి సంజీవరావు, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

# సైనిక సంక్షేమ నిధికి మహిళా వాకర్స్ విరాళం



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 06:** ఆర్మెడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా సైనిక సంక్షేమ నిధికి నలుగురు మహిళా వాకర్స్ సభ్యులు రూ.35,000/- విరాళం అందించారు. అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు కూచిమంచి నాగమణి ఈ నిధికి రూ.25,000/- ఆమె సోదరీమణులు బాపనమ్మ, జానకి చెరో ఐదు వేల రూపాయల విరాళాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా వాకర్స్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి,బులెటిన్ ఎడిటర్ పుత్సా కృష?కామేశ్వర్,కోనసీమ మాజీ సైనికోద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు దొంగ మూర్తి, కార్యదర్శి రాంబాబు, శ్రీనివాసరావు,గోటేటి గంగాధరరావు పాల్గొన్నారు.అనంతరం భూరి విరాళం అందించిన కూచిమంచి నాగమణిని దుశ్శాలువాతో సత్కరించారు...

## అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

స్థానిక రాజేంద్ర నగర్ లో ఉన్న అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయంలో న్యాయవాది, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాడేపల్లి విజయ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాడేపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని మహూ సైనిక స్థావరంలో, మహర్ కుటుంబంలో 1891 ఏప్రిల్ 14న జన్మించారన్నారు.

ఎన్నో అవమానాలను, అడ్డంకులను దాటుకుని ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచంలోనే గొప్ప న్యాయవాదిగా ఎదిగారన్నారు. స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి, దేశానికి మార్గదర్శకత్వాన్ని అందించారని, రాజ్యాంగ శిల్పిగా నిలిచారన్నారు.



సామాజిక సంస్కరణలు కుల నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని సమానత్వం కోసం కృషి చేశారన్నారు. ఆయన డిసెంబర్ 6, 1956న మహారాష్ట్ర లో పరమపదించారన్నారు. అయన వర్ధంతి సందర్భంగా, ఆయన జీవితంలోని కష్టాలు, సమాజం కోసం ఆయన చేసిన త్యాగాలు, దేశానికి అందించిన సేవలు, రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ కల్పించిన హక్కులు, విధులను గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన విద్య, ఉద్యోగ, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రచనలు అధ్యయనం చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను అందుదుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి నాయకులు కడిమి జీవన్, చోదగిరి వినయ్ కుమార్, కడిమి అజయ్, ముకే నవీన్, మరపట్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి కమండలేశ్వర స్వామి దేవస్థానానికి సోలార్ పవర్ ప్లాంట్ విరాళం



ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానానికి దాతృత్వం మరొక ఉదాహరణగా నిలిచింది. కీ.శే. ర్యాలి సుబ్బారావు గారి జ్ఞాపకార్థం ఆయన భార్య శ్రీమతి లక్ష్మీ మాణిక్యాంబ మరియు చెన్నైకు చెందిన పి.వి.వి. సుబ్రహ్మణ్యం –సుబ్బలక్ష్మి దంపతులు కలిసి 1,50,000 రూ విలువైన 3 కె డబ్ల్యు పి ఆన్–గ్రిడ్ సోలార్ రూఫ్‌టాప్ పవర్ ప్లాంట్‌ను దేవస్థానానికి దానం చేశారు.దేవాలయ అభివృద్ధి, విద్యుత్ వ్యయాల తగ్గింపు, పర్యావరణ హితం దృష్ట్యా ఈ సోలార్ పవర్ ప్లాంట్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని దేవస్థాన అధికారులు పేర్కొన్నారు.

విరాళం అందజేసిన దాతలకు శ్రీ ఉమా కమండలేశ్వర స్వామివారి ఆశీర్వచనం చేయించి, దేవస్థాన అధికారులు శేష వస్త్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఇకపై ఆటోమేటిగ్గా జరిమానా

నగర పౌరుల భద్రత కోసమే : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** నగర పౌరుల భద్రత కోసం సీసీ కెమెరాల వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా వెల్లడించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ట్రాఫిక్, రవాణా, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను గుర్తించేందుకు అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కూడళ్లలో ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రీడర్, రెడ్ లైట్ వయోలేషన్ డిటెక్షన్ కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్ తో వాటి కనెక్టివిటి, పనితీరుపై సుధీర్ఘంగా చర్చించారు. వీటి తో ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్, సీట్ బెల్టు లేకుండా డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడిపేవారికి ఆటోమెటిక్ గా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కెమెరాలను ఆర్టీజీఎస్ తో అనుసంధానించడం జరుగు తుందన్నారు. సాధ్యాసాధ్యాల పరిశీలనకు నగరపాలక, ట్రాఫిక్, రవాణా శాఖ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, సీఐ(ట్రాఫిక్) నబి, సీఓసీ ఇంఛార్జి రవితేజ, ఆర్టీవో అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ విద్యార్థి రవితేజ కు అభినందనలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** స్థానిక ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బొక్కా రవితేజ గత గురువారం స్టేట్మెంట్ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన త్రోబాల్ స్టేట్ లెవెల్ పోటీల్లో గెలిచి నేషనల్ లెవెల్ కు ఎంపిక అయ్యారు. ఈ విద్యార్థి రవితేజని ఆదిత్య కళాశాల యాజమాన్యం చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ వి. ఎల్. నాయుడు ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్ అభినందించారు. రవితేజ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా 69వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 6 :** మండలంలోని గంగవరం బస్టాండ్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశ పౌరులు అందరి కొరకు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిదనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవ్వ భూషణం,తరపట్ల ఆనందరావు, చెల్లె నాగేశ్వరరావు, తోకల శ్రీనివాస్, మల్లిడి వెంకట్రావు, పాము భాస్కరావు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

* డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
* అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 6 :**భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. శనివారం గోకవరం బస్టాండ్ ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తి గా తీసుకోవాలని అందరూ కృషి చేయాలని అన్నారు. దేశం లో ఉన్న కుల వివక్షత, అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.

**మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ నివాళులు..**

మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలయ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఆయన ముందుచూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు.



**సిపిఎం నాయకులు టి అరుణ్...**

సిపిఎం నాయకులు టి అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరించి కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందని అన్నారు. బిజెపి నిరంకుశ విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన నాయకులు దాసి వెంకట రావు,, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, మొఖమాటి సత్యనారాయణ, అర్ధాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు , కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి , కప్పల వెలుగు కుమారి, కోసూరు చండీప్రియ, ముప్పిడి రాజు, ఇసుకపట్ల రాజేష్, మహమ్మద్ అప్సరి, , అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, , కోరుకొండ మురళి, పాడి రామారావు, సమ్మతం గన్నయ్య, పులిదిండి ఆనంద్ కుమార్, మర్రి బాబ్జి, పిక్కి నాగేంద్ర, తగరం సురేష్, మరుకుర్తి నరేష్ కుమార్, యనమల రంగబాబు, మీనాక్షి రెడ్డి, నర్సిపల్లి హారిక, కౌలూరి వెంకట్రావు, కప్పల సతీష్ ప్రసాద్, ఏలేటి రాజారావు, ప్రసన్నకుమార్, దొరబాబు, దీయన ఠాగూర్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్న దర్శనానికి భక్తుల సందడి

* కొనసీమ వాడపల్లి క్షేత్రంలో ఆధ్యాత్మిక వేడుకలు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్6:**కొనసీమ తిరుమలగా ఖ్యాతి పొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం భక్తుల రద్దీతో సందడిగా మారింది. అలివేలుమంగ, పద్మావతి సమేతంగా కొలువై ఉన్న శ్రీ వెంకన్నను దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు.శుక్రవారం సాయంత్రం నుంచే కాళ్లనడకన విచ్చేసిన భక్తులు ఆలయ సన్నిధిలో విధిగా మకరందం పోశారు. శనివారం వేకువజామున గౌతమీ గోదావరిలో తలస్నానం చేసి, తలనీలాలను సమర్పించిన అనంతరం నిలువెత్తు దర్శనం కోసం దీరనిరీక్షణకు సిద్ధమయ్యారు.ఆలయంలో మేలుకొలుపు సేవ నుంచి ఐశ్వర్యలక్ష్మీ హోమం వరకు ప్రతీ సేవ అర్చకుల చేత వైభవంగా జరిగింది. వసంత మండపంలో అష్టోత్తర పూజలు, నిత్యకళ్యాణం ప్రకాశవంతంగా నడిచాయి. స్వామివారి తొలి హారతితో భక్తుల హృదయాలు పరవశం చెందాయి.

దర్శనం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ సక్రమంగా జరిగి, సేవ భక్తి కలసి ఆ క్షేత్రాన్ని మరింత పవిత్రంగా మార్చాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఉప కమిషనర్ ఎం.ఎస్. చక్రధర్ రావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి సేవలను పర్యవేక్షించారు.అలాగే రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము అదనపు సిబ్బందితో రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బాధ్యతగా నిర్వహించారు.కొనసీమ వాడపల్లి – ఏడువారాల వేడుకలో ఆధ్యాత్మిక ఉత్సాహం తారాస్థాయిలో నిలిచింది.

## తాళ్లపూడి సెయింట్ యూజిన్ విద్యార్థుల ప్రతిభ



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 6:**తాళ్లపూడి సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కనబరిచిన ప్రతిభతో ఆ స్కూల్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ కు నమోదు అయింది. స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిమషాల్లో 300 ఆవిష్కరణలు చేసి ప్రతిభ కనబరిచారు. స్కూల్లో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో కొత్త వరల్డ్ రికార్డ్‌ను సాధించారు. వరల్డ్ రికార్డు కోసం ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమాన్ని స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 300 ఆవిష్కరణలను పూర్తి చేశారు. ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని, ఈ ఆవిష్కరణలను ప్రదర్శించడం ద్వారా, ఈ రికార్డ్‌ను సంస్థ అధికారికంగా నమోదు చేసింది. స్కూల్లో జరిగిన కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ జాన్ బిట్టొ, ఆరోన్, జయంత్, జోస్మిన్ జాయ్, ఉపాధ్యాయులు, నాయకులు కంఠమణి రామకృష?, సూరపనేని చిన్ని, సిద్దా దుర్గా ప్రసాద్, సూర్యదేవర రంజిత్, కైగాల శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేమవరంలో పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 06:** అమలాపురం రూరల్ మండలం ఏ.వేమవరంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు.కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు,అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి,జెడ్పీటీసీ పందిరి శ్రీహరి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి,సర్పంచ్ గోకరకొండ వాసు,ఆర్డీఎస్ ప్రసాద్,కల్వకోలను తాతాజీ తదితరులు పాల్గొన్నారు...

## గౌరీ దేవి అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి.

* వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 6:** గౌరీ దేవి అమ్మవారి ఆశీస్సులు అందరి పైనా ఉండాలని ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గవర్ల రామాలయంలో ఉన్న గౌరీదేవి అమ్మవారిని, కిర్లంపూడి రమణయ్యపేటలో ఉన్న గౌరీ దేవి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్ద ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అధ్యాత్మికత ఎంతో అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, ప్రత్తిపాడు వైసిపి పార్టీ మండల ప్రెసిడెంట్ రామిశెట్టి నాని ఆయా రామాలయ కమిటీ పెద్దలు, ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## బొల్లెద్దుపాలెంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పరామర్శ..

రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 6:**కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోకేటి సుబ్బారావు,నక్క బాబ్జి ని రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం, శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు, బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే కేశవరావు, చీటిగోలు పద్రాజు,గోకేటి సుబ్బారావు,నక్క బాబ్జి, కట్ట వెంకన్న బాబు, పులగం వీరబాబు, బుర రత్నజీ, పసిం సింహాద్రి, స్కూల్ చైర్మన్ అప్పన్న, సత్యనారాయణ, పుప్పాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..



ఎమ్మెల్యే బత్తుల బలరామకృష

**కోరుకొండ,పెన్ పవర్, డిసెంబర్ 6:** రాజానగరం నియోజకవర్గం సూర్యారావుపేటలో బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష? నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన అఖండ రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ చూపిన మార్గం ఈ దేశానికి ఎల్లప్పుడూ అత్యవసరం. 2047 వికసిత భారత్ లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి అంబేద్కర్ ఆలోచనలకు ప్రతిరూపంగా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ మనం ఒక అడుగు ముందుకు వేస్తేనే దేశం, రాష్ట్రం, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తి రాజ్యాంగం ఇచ్చిన బహుమతి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన , తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## 51 వ ఫెయిత్ చర్చ్ రక్షణ మహోత్సవాలు గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 06:**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణ కొండయ్య చెరువు వద్దగల

51వ ఫెయిత్ చర్చ్ రక్షణ మహోత్సవాలు గ్రాండ్ క్రిస్మస్ పండుగ వేడుకలు డిసెంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఘనముగా ప్రారంభించారు. బిషప్ డాక్టర్ జీ జే జ్యోతి ఆనంద్ తెలిపారు ఈ మూడు రోజుల రక్షణ మహోత్సవంలో శనివారం సువార్త తెలుపుటకు క్రైస్ట్ టెంపుల్ విజయవాడ డాక్టర్ పౌలు ఇమ్మానియేల్ పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఏడవ తేదీ ఆదివారం వరల్డ్ ఇవాంజలిజమ్ ప్రపంచ ప్రవక్త ఎం. అనిల్ కుమార్ పాల్గొని ప్రజలకు సువార్త దైవ సందేశం తెలుపుతరని అన్నారు. తెలిపారు కావున గూడెం పట్టణ పరిసర ప్రాంతాల క్రైస్తవులందరూ పాల్గొని దైవ సందేశాన్ని వినాలని కోరారు.



## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 6 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,34,140, అన్నదాన విరాళాల ద్వారా రూ. 64,141, కేశ ఖండన ద్వారా రూ. 5,640, తులాభారం ద్వారా రూ. 500, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 17,595, మొత్తం రూ. 2,22,016 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఎబిజీ రెడ్డి బాబును పరామర్శించిన. మాజీ ఎంపీఅనురాధ



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 06:** గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ అమలాపురం లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సీనియర్ జర్నలిస్టు ఏ బి జె రెడ్డి బాబుని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ ఆయనను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు సమాజానికి ఇటువంటి నిజాయితీగల జర్నలిస్టులు ఉండాలని ఆయన తొందరగ కోలుకోవాలని అన్నారు ఆయన వెంట కామనగరువు సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మోటూరు సత్యం కాపు అంబికా శ్రీను తదితరులు ఉన్నారు మరియు బీఎస్పీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పలువురు జర్నలిస్టులు పరామర్శించారు.

## ఏలేశ్వరం శ్రీ గౌరీ శంకర్ ల ఉత్సవాల్లో పాల్గొన్న ముదునూరి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** వైసీపీ నాయకుడు ముదునూరి మురళి కృష ంరాజు కు ఏలేశ్వరం పట్టణంలో శ్రీ గౌరీ శంకర ఉత్సవ కమిటీ శనివారం స్వాగతం పలికారు. వైసిపి నర్సాపురం పార్లమెంటరీ పరిశీలకుడు గా నియమింపబడ్డ మురళి కృష ంరాజు పెద్దవీధి శ్రీ గౌరీ శంకర ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ గౌరీ శంకర ఉత్సవమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గౌరీ శంకరుల నిమజ్జోత్సవానికి ఊరేగింపు నకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవ కమిటీకి మురళి రాజు 15వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పైల సుభాష్ చంద్రబోస్, అలమండ చలమయ్య, బోధ చిరంజీవి, ముచ్చి అప్పలరాజు, బెల్లం శ్రీను, పైల శ్రీధర్, పొట్నాల అప్పారావు, పాండవులు , బూర్ల సత్తిబాబు, కడెం సెట్టి వాసు , కరోతు అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గంగవరంలో నయా చేతన్ ర్యాలీ




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:**స్త్రీలకు స్వేచ్ఛనిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ అన్నారు. శనివారం స్థానిక వై జంక్షన్ లో గ్రామ సమైక్య ఆధ్వర్యంలో నయ చేతన్ 4 జెండర్ సంబంధించి మహిళలు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, క్లస్టర్ సిసి మోహన్ లక్ష్మి, సింహాచలం, వి ఏ ఓ నాగమణి, గ్రామ సమైక్య లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్స్ పోలీస్ శాఖలో అంతరాగం

**జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**

**ఘనంగా 63 వ హెూంగార్డ్స్ ఆవిరావే దినోత్సవ వేడుకలు**



**రాజమహేంద్రవరం పెన్ పవర్, డిసెంబరు 6:** హెూంగార్డ్స్: 63 వ ఆవిరావే దినోత్సవం సందరమేుగా తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయం నందు హెూమ్ గార్డ్స్ "రైజింగ్ డే" పరేడ్ నకు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ముఖ్య అతిధిగా హాజరైయారు. ఈ సందరరేగా విచ్చేసిన జిల్లా ఎస్పీ కి మహిళా హెూంగార్డ్స్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పరేడ్ కమాండర్ ఆర్.ఐ (హెూం గార్డ్స్) పి.వి అప్పారావు పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ, హెూంగార్డులు నిస్వార్థ సేవలు అందిస్తున్నారని, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తు న్నారన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని, పోలీస్ శాఖకు వారు చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సూచించారు.

జిల్లా పోలీసు శాఖ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచిన బి ఎస్ ఎస్ ఉపేంద్ర పవన్ , పి. వెంకటరమణ , వి.జి చౌదరి , జి.ఎస్.ఎస్ ప్రకాష్ , జి. ప్రవీణ్ కుమార్, సిహెచ్. వి సుబ్రహ్మణ్యం , హెూంగార్డ్స్ కు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు.

అనంతరం జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి రిటైర్ అయిన ఇద్దరు హెూంగార్డులకు, జిల్లా యూనిట్ హెూంగార్డ్స్ జీతాన్ని చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళి కృష? , అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) ఏవి సుబ్బరాజు , అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) చెంచి రెడ్డి , జోనల్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

## సంస్కరణలకు ఆద్యుడు డాక్టర్ అంబేద్కర్



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ పరిధిలోని స్థానిక మున్సిపల్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని, ఆయనలోని నాయకత్వ లక్షణాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచిపోయిన మహనీయుడని, అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కొనియాడారు.

## గోరింటలో చిరు సంచుల క్షేత్ర ప్రదర్శన




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 6 :** మండల పరిధిలోని గోరింట గ్రామంలో శనివారం చిరు సంచుల క్షేత్ర ప్రదర్శన నిర్వహించినట్లు పెద్దాపురం మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో చిన్న చిన్న ప్రయోగాత్మక క్షేత్రాలను ఏర్పాటు చేసి, కొత్త వరి వంగడాల రకాలు లేదా పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువులు, చీడపీడల నివారణ పద్ధతులను రైతులకు నేరుగా చూపించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందరరేగా రామకృష? కోటేశ్వరరావు పొలంలో ఆర్జీఎల్ 7045 వరి రకాన్ని చిరు సంచి ఇవ్వడం జరిగిందని, ఈ రకంలో పంట కోత ప్రయోగం కూడా చేయడం జరిగిందన్నారు. ఈ చిరు సంచి రకం గింజ బిపిటి రకం గింజ కన్నా కొంచెం మోటగా ఉందని, అలాగే కాల పరిమితి కూడా బీపీటీ కన్నా 15 రోజులు ఎక్కువని తెలిపారు. ఈ ప్రాంతానికి స్వర?తో పాటు కోతకు వచ్చే రకాలు అందించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామశర్మ, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఐ. సుధీర్ కుమార్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి అంబేద్కర్



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 6 :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని ఎంపీడీవో కె.వి. సూర్యనారాయణ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో, తదితర కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని, మహిళల కోసం ఆయన చేసిన త్యాగాన్ని మరువరాదన్నారు. మహిళల కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టినా ఆమోదం కాలేదని తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహెూన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలు సాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి. శేఖర్ రెడ్డి, కార్యాలయ ఏవో సత్యనారాయణమూర్తి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 06:** భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ.రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండల పరిధి అన్ని గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు దేశానికి ఎనలేనివి అన్నారు. దేశాల్లో భారతదేశ రాజ్యాంగానికి అధిక ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడానికి రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ విశ్వప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, నాగలక్ష్మి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం




**పెన్ పవర్ భీమవరం నవంబర్ 06**

భీమవరం: జిల్లాలో శాంతి భద్రతలను మరింత పటిష‘ం చేస్తూ, రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరము మరియు సంక్రాంతి పండుగల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలను చేపట్టాలని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., గారు అన్ని పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నుండి జూమ్ వీడియో కానారేన్సింగ్ ద్వారా జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్న నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ గారు నిర్వహించారు.

సమావేశంలో గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు అయిన కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో, అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాల సంబంధిత కేసుల దర్యాప్తు పురోగతిపై పోలీస్ స్టేషన్ల వారీగా సవివరంగా సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసులను అత్యవసరంగా తగ్గించాలని, ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలలో దొంగిలించిన సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

కేసుల ఛేదింపులో సాంకేతిక సాధనాలను సమర్థవంతంగా వినియోగించాలని, నాణ్యమైన చార్జ్ షీట్లు దాఖలు చేసి నేరస్తులకు కఠిన శిక్షలు విధించేలా చర్యలు వేగవంతం చేయాలని ఎస్పీ గారు అధికారులను కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా కేసుల సంఖ్య, అరెస్టుల వివరాలు, చార్జ్ షీట్లు దాఖలు చేసిన స్థితి, దర్యాప్తు ఆలస్యానికి గల కారణాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే నాన్ బెయిలబుల్ వారెంట్లు, కోర్టు సమన్లు పెండింగ్‌లో లేకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని, కోర్టులతో సమన్వయం మెరుగుపరచాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు బ్లాక్ స్పాట్లను గుర్తించి, హెల్మెట్, ట్రాఫిక్ చెకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వేగంగా స్పందించి పారదర్శకంగా పని చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, నరసాపురం డిఎస్పీ శ్రీమతి జి.శ్రీ వేద, తాడేపల్లి గూడెం డిఎస్పీ శ్రీ డి. విశ్వనాథ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా ఐటీ కోర్ ఎస్సై శ్రీ ఎస్. రవి కుమార్‌తో పాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత జాతికి అంబేద్కర్ సేవలు కొనియాడదగినవి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** భారతజాతి కి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన సేవలు కొనియాడదగినవి అని ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల రమేష్ అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన నిమ్న జాతుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన అంబేద్కర్ భవిష్యత్ తరాలకు సమసమాజ నిర్మాణం చేయాలని రాజ్యాంగ రచన స్పష్టం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండుపల్లి చక్రం, గొడుగు నాగేంద్ర, పేకల జాన్, బత్తిన శీను , అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నిజం చేయాలన్నదే ప్రాపర్టీ బజార్ లక్ష్యం




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 6:** సాధారణ మధ్య తరగతి కుటుంబాలు సొంత ఇల్లు నిర్మించుకోవాలని ఎంతగా కోరుకున్నా, ప్రస్తుత రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పెరిగిన నిర్మాణ వ్యయాలు, స్థలాల ధరలు భారీ భారం అవుతున్నాయని ప్రాపర్టీ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శివ సత్య సాయి ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల గృహసాధన సాకారం కావడమే లక్ష్యంగా 'ప్రాపర్టీ ఫెస్ట్-2025' పేరుతో డిసెంబర్ 7న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాకినాడ ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న పవిత్ర అవెన్యూస్ గేటెడ్ కమ్యూనిటీలో ఈ ఫెస్ట్‌ను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఇయర్ ఎండింగ్ స్పెషల్‌గా బిగ్గెస్ట్ డిస్కౌంట్ ఆఫర్లు అందుబాటులో ఉండగా, సొంత ఇల్లు లేదా స్థిరాస్తి కొనాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజల బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకుని, అందుబాటు ధరల్లో ఉత్తమ లొకేషన్లలో ఇండ్లు, ప్లాట్లు ఏర్పాటు చేయడం తమ ప్రాథమిక ధ్యేయమని ఆయన చెప్పారు. "ఎవరైనా మనను సంప్రదిస్తే, వారి బడ్జెట్‌కు తగ్గట్లుగా మంచి ఇంటిని ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా మార్గదర్శనం చేస్తాం" అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాపర్టీ బజార్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామి దర్శనానికి భక్తుల సందడి



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 6 :** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని ప్రాచీన జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఐదు బుధవారాల సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. 11వ శతాబ్దం నాటి ఈ దేవాలయానికి రాష్ట్రం మొత్తంతో పాటు ఇతర రాష్ట్రముల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి నిలువెత్తు దర్శనం తీసుకుని పుణ్యఫలాన్ని పొందారు.

శనివారం వేకువజామున స్వామి వారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవలను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేకతగా నిలిచింది స్వామివారి మరో రూపం "బదిలీ స్వామి" అని ప్రజలు ఆకట్టుకునే పేరు. స్వామిదర్శనం చేసుకున్న తరువాత ఉద్యోగులు కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు పొందుతారన్న భక్త విశ్వాసం కారణంగా ఈ కాలంలో రద్దీ మరింతగా కనిపించింది.

దర్శనం ముగిసిన అనంతరం భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదానాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. వెంకటరమణమూర్తి తెలిపారు.

భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని ఆలయ పాలకమండలి నూతన చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో వసతి గృహాలు, శానిటేషన్, భక్తుల దారిదీపాలు వంటి అంశాల్లో మెరుగుదల చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## ఈనెల 10న నవోదయ మోడల్ పరీక్ష



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 6:** ఈనెల 10వ తేదీన జగ్గంపేట శివారు నీలాద్రిరావుపేట శ్రీ సహస్ర విద్యానికేతన్ హైస్కూల్ నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల మణికంఠ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తాము నవోదయ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. నవోదయ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అవగాహన కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని దీనికి ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ట్రాన్స్ పోర్టు ఏర్పాటు చేస్తామన్నారు. నవోదయ పరీక్షకు రాసేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు ఈ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8018040190, 9347703254 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కరప మండల సర్వసభ్య సమావేశం: బడ్జెట్ ఆమోదం, వేతనాలపై నిరసన




**కరప, పెన్ పవర్, డిసెంబర్ 6**: కరప మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. అయితే, మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు ముఖం చాటేయడంతో మూడునెలలకొకసారి జరిగే ఈ సమావేశం వెలవెలబోతూ కనిపించింది. గౌరవ వేతనం చెల్లించకపోవడంపై ఎంపీటీసీ సభ్యులు నిరసన వ్యక్తం చేయడంతో పాటు, మండల సమావేశాలకు ఎందుకు రావాలంటూ ప్రశ్నించడం ఈ సమావేశంలో ప్రధానాంశంగా నిలిచింది. ఉదయం 10.30 గంటలకు జరగాల్సిన సమావేశానికి కోరం లేకపోవడంతో గంటన్నర ఆలస్యంగా, కేవలం 8 మంది ఎంపీటీసీలు హాజరవ్వగా అధికారులు సమావేశాన్ని నిర్వహించి, ముగించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులు గాంధీ మహాత్ముని విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమయ్యే ధృవపత్రాలు, ఇతర పౌరసేవలకోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, 'మనమిత్ర' (వాట్సాప్ గవర్నన్స్) యాప్ ఎంతో ఉపయోగపడుతుందని, దీనిపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. అలాగే, 11,264 మంది పింఛన్‌దారులకు రూ. 4.87 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. 'కౌశలం' (వర్క్ ఫ్రమ్ హోమ్) కార్యక్రమం ద్వారా ఇంటి వద్ద నుంచే ఉద్యోగం చేసుకునే కార్యాచరణ రూపొందించామని, అర్హులైన 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, డిప్లమో, ఐటీఐ వంటి కోర్సులు పూర్తి చేసిన వారందరూ గ్రామ సచివాలయాల్లో నిర్వహించే కౌశలం పరీక్షకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. అనంతరం, ఎంపీడీఓ జె. శ్రీనివాస్ సూచనల మేరకు ఏఓ బీఎల్ నరసింహం 2025-26 సవరణ బడ్జెట్, 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను సభ ముందు ఉంచారు. ఇందులో స్టాంపు డ్యూటీపై సుంకం, తలసరి గ్రాంటు, వేలముల ద్వారా, జాతీయ ఉపాధిహామీ పథకం తదితరాల ద్వారా మొత్తం రూ. 22,31,15,000 ఆదాయంగాను, అభివృద్ధి పనులు, ఎస్సీ/ఎస్టీ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం, అత్యవసర మంచినీటి సౌకర్యం, కార్యాలయ నిర్వహణ, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని పద్దులు కలిపి మొత్తం రూ. 22,30,04,700 వ్యయంగాను, రూ. 1,10,300 మిగులు బడ్జెట్‌గాను చూపించారు. ఈ మిగులు బడ్జెట్‌ను సభ్యులు కరతాళధ్వనుల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. బడ్జెట్ ఆమోదం తర్వాత ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు వివిధ శాఖల ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వాకాడ ఎంపీటీసీ సభ్యుడు చక్కపల్లి ఫకీర్రావు మాట్లాడుతూ, రెండేళ్లుగా గౌరవ వేతనం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ వేతనం చెల్లించకపోతే మళ్లీ మూడు నెలలకు జరిగే సమావేశాన్ని బహిష్కరిస్తామని, ఈ మేరకు తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తహసీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న 1300 మందిలో 668 మందే అర్హులుగా ఉన్నారన్నారు. 21,271 మందికి కుల ధృవీకరణ పత్రాలు, 25,500 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. మొంధా తుఫాను కారణంగా 5,152 ఎకరాల్లో 6,054 మంది రైతులకు నష్టం వాటిల్లిందని, పరిహారం మంజూరు కాగానే ఇస్తామని ఏఓ ఇమ్మిడిశెట్టి సత్య తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జె. శ్రీనివాస్, ఎంఈఓ కె. బుల్లికృష్ణవేణి, డిప్యూటీ ఎంపీడీఓ ఎస్ వీ శ్రీనివాసరావు సహా వివిధ శాఖల అధికారులు తమ శాఖల గురించి వివరించారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా కురసాల కన్నబాబు: కరపలో మాజీమంత్రి పరామర్శ



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 6:** వైఎస్సార్సీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీమంత్రి కురసాల కన్నబాబు శనివారం కరప మండలంలో పర్యటించి, ఇటీవల కుటుంబ పెద్దను కోల్పోయిన పార్టీ ఎస్సీ నాయకుడు వజ్రపు కామేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వేములవాడ గ్రామ శివారు పోలినాటివారి వీధికి చెందిన మండల ఎస్సీ నాయకుడు వజ్రపు కామేశ్వరరావు తండ్రి వజ్రపు వెంకట్రావు మరణించడంతో, మాజీమంత్రి కన్నబాబు హుటాహుటిన నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి నివాసానికి చేరుకున్నారు. దివంగత వెంకట్రావు పార్థివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, మాజీమంత్రి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి వారిని ఓదార్చారు. ?కురసాల కన్నబాబు మాట్లాడుతూ, వెంకట్రావు మరణం పార్టీకి తీరని లోటని, వారి సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. "కామేశ్వరరావు కుటుంబం పార్టీలో కీలక పాత్ర పోషిస్తోంది. నేడు వారు కష్టకాలంలో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ నాయకులందరం వారికి అండగా ఉంటాం. ఏ అవసరం వచ్చినా, ఏ ఇబ్బంది ఎదురైనా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా సహాయం అందిస్తాం," అని భరోసా ఇచ్చారు. కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడమే తమ ధ్యేయమని, నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తనూ తమ కుటుంబ సభ్యులుగానే చూస్తామని కన్నబాబు స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, యండమూరు మాజీ సర్పంచ్ మారెళ్ల వెంకటరమణ, చిన్నం వెంకటేశ్వరరావు, రొక్కాల తారకేష్, మారెళ్ల సిద్ధు, బందే వీరబాబు, విత్తనాల శ్రీను, సాదే లోహిదాస్, ఈశ్వరరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన విద్యుత్ శాఖ సిబ్బంది.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 6:**మండల కేంద్రమైన కిర్లంపూడి విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ సిబ్బంది బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జగపతినగరం కొత్తపేటలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా లైన్మెన్ బోస్ మాట్లాడుతూ భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగ నిర్మించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడం మనందరికీ ఏంతో గర్వకారణమన్నారు.స్వాతంత్రం అనంతరం దేశానికి మొట్టమొదటిగా న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించారని కొనియారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం అయన అందించిన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది లైన్మెన్ శంకర్,దుర్గాప్రసాద్,అశోక్ కుమార్ మణికంఠ,సత్తియ్య తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ అనుమానిత కేసు బాధితుడిని పరామర్శించిన జిల్లా మలేరియా అధికారి



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబరు6:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఐనవిల్లి మండలం వీరవల్లిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలవలపల్లి ప్రాంతంలో డెంగ్యూ అనుమానిత కేసు నమోదైంది. బాధితుడు ప్రస్తుతం కాకినాడ జి.జి.హెచ్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఈరోజు బాధిత కుటుంబాన్ని సందర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ జ్వరాల తాజా పరిస్థితిని అధికారులు సమీక్షించారు.పి.హెచ్.సి
వైద్య అధికారి డా. పి. విజయ్‌తో సమావేశమైన ఆయన,ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం పటిష్ఠంగా అమలై ఉంటే డెంగ్యూ కేసులను సమర్థంగా అరికట్టవచ్చు అని సూచించారు. చేపట్టిన చర్యలపై వివరణ కోరగా, గ్రామాల్లో సర్వే నిర్వహిస్తూ, నీటి నిల్వలను తొలగిస్తూ, దోమల ఉత్పత్తి నిరోధానికి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యాధికారి వివరించారు. ఇంటి లోపల పైరెత్రం పిచికారీ, నీటి కుంటలు%–%డ్రైనేజీల్లో అబేట్ ద్రావకం వాడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్. రాజాబాబు,యమ్.పి.హెచ్.ఎస్. ఎమ్.వి. రామరావు, హెల్త్ అసిస్టెంట్స్ ఎమ్. నరసింహారావు, పి. సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
కొత్తపేట సబ్ యూనిట్‌లో రివ్యూ సమావేశం అనంతరం వానపల్లి పి.హెచ్.సి లో జరిగిన హెల్త్ అసిస్టెంట్స్ వీక్లీ రివ్యూ మీటింగ్‌కు విచ్చేసిన జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, గ్రామాల్లో నిరంతర జ్వరాల సర్వే, రక్తపూతల సేకరణ, నీటి నిల్వలు%–%చెత్తాచెదారం తొలగింపుపై సిబ్బంది మరింత దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే స్క్రబ్ టైఫస్ కారక పురుగుల నివారణకూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. హెల్త్ కార్డులను పరిశీలించిన ఆయన, అసంపూర్తిగా ఉన్న రికార్డులు వచ్చే వారానికి సరిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసమావేశంలో అవిడి, వానపల్లి, వీరవల్లిపాలెం, ఐనవిల్లి, ముక్కామల పి.హెచ్.సి హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములు (ల్యాండ్ సీలింగ్) ఉన్న నిరుపేదలకు కొత్త చిక్కులు

- రైతు భరోసా బంద్, పంట కొనుగోలుకు అడ్డంకులు
- కౌలు రైతులుగా ఉన్న ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ వర్తించదా?

**కరప, పెన్ పవర్, డిసెంబర్ 6:** దశాబ్దాల క్రితం ప్రభుత్వం అప్పగించిన పంటభూములు (ల్యాండ్ సీలింగ్ భూములు) ఇప్పుడు నిరుపేదలైన ఎస్సీ, బీసీ రైతులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. కరప మండలం వేళంగి గ్రామంలో సుమారు 30 సంవత్సరాల క్రితం ఒక్కొక్కరికి 20 సెంట్ల చొప్పున ప్రభుత్వం అందించిన ఈ భూములను అప్పటినుంచి సాగు చేసుకుంటూ, పట్టాదార్ పాసుపుస్తకాలు కూడా పొందిన 13 మంది లబ్ధిదారులు ప్రస్తుతం తీవ్ర అయోమయాన్ని ఎదుర్కొంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరికి రైతు భరోసా పథకం వర్తించేది, పంటను ఈ-క్రాప్ నమోదు చేసి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేవారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, తమ భూములు ల్యాండ్ సీలింగ్ పరిధిలోకి వస్తున్నాయన్న కారణంతో అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయడం లేదని, పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునే అవకాశం కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పండించిన పంటను ఏమి చేసుకోవాలో తెలియక మేము అయోమయంలో ఉన్నాం. గతంలో అన్నీ సక్రమంగా జరిగేవి," అని ఆ గ్రామానికి చెందిన లబ్ధిదారు సవిలే రాజేష్ తెలిపారు. లబ్ధిదారులుగా ఉన్న ఈ 13 మంది రైతులు శనివారం తహసీల్దార్ టి. దుర్గాప్రసాద్‌ను కలిసి తమ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. తమ పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని తమకు వర్తింపజేయాలని వారు కోరారు. తహసీల్దార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ల్యాండ్ సీలింగ్ భూములను ప్రస్తుతం 22(ఎ) రిజిస్టర్లో 'నిషేధిత జాబితా'లో నమోదు చేశారని, ఈ సాంకేతిక సమస్యే పథకాలు నిలిచిపోవడానికి, ఈ-క్రాప్ నమోదు కాకపోవడానికి కారణమని గుర్తించారు. ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుపేద రైతులు తమ హక్కులను, పథకాలను తిరిగి పొందేలా చూస్తామని బాధిత రైతులకు హామీ ఇచ్చారు. దశాబ్దాలుగా సాగులో ఉన్న నిరుపేదల భూములపై సాంకేతికపరమైన అడ్డంకులు సృష్టించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా దళితులు, బీసీలకు చెందిన ఈ భూములకు పథకాలు వర్తించకపోవడం, పంట కొనుగోలుకు నోచుకోకపోవడం ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రశ్నిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ల్యాండ్ సీలింగ్ భూములు కలిగిన నిరుపేద రైతులు వేల సంఖ్యలో ఉన్నందున, వేళంగి రైతుల సమస్యకు లభించే పరిష్కారం వారికి ఒక మార్గదర్శి అవుతుందని చెప్పవచ్చు.

## లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.




చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ శివరామకృష్ణ

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 6:**విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం విద్యార్థి స్థాయి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ చిట్టూరి శివరామకృష్ణ సూచించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి లో గల ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ వార్షికోత్సవం నూతన విద్యార్థుల స్వాగతం కార్యక్రమం శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ స్ చైర్మన్ చిట్టూరి శివరామకృష్ణ కళాశాల చైర్మన్ ప్రగలపాటి కనకరాజు కరస్పాండెంట్ నాగమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సీనియర్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని వారి సూచనల మేరకు భవిష్యత్తుకు నాంది వేసుకోవాలని అన్నారు. స్నేహంతోనే వృద్ధిలోకి రావచ్చని అని అన్నారు.
ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఫార్మసీరంగంలో 100 సంవత్సరాల అనుభవం గల శివరామకృష్ణ సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం సూచనలతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ఆధునిక లేబరేటరీ ,గ్రంధాలయల ను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల వార్షికోత్సవని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ సృజిని, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ హారిక, అధ్యాపక బృందం కామేష్ డాక్టర్ పైడిరాజు ప్రేమ్ కుమార్ సంకీర్తన దీప్తి ప్రీతి శిరీష డాక్టర్ గణేష్ డాక్టర్ పవన్ అమరేంద్రబాబు రత్న జ్యోతి దివ్య సత్య కళ స్వర్ణ అలేఖ్య దుర్గ భవాని దివ్య క్రాంతి విజయ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి తమ సూచనలను అందజేశారు.

## జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 06:**ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. ఆలయ విశిష్టతను పురస్కరించుకుని అనపర్తి మహేంద్రవాడ నుంచి వచ్చిన యాత్రికులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాత్రికులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈదేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకుని ఆలయానికి తరలివచ్చినట్లు మహిళలు వివరించారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలు తమను విశేషంగా ఆకట్టుకుందని యాత్రికులు తెలిపారు.

## ఆదర్శలో నూతన విద్యార్థులకు స్వాగత వేదిక వార్షికోత్సవం



**గోకవరం, పెన్ పవర్, డిసెంబర్ 06 :**ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నూతనంగా చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగత వేదిక 22వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ మరియు డైరెక్టర్ చిత్తూరు గ్రూప్ ఆఫ్ కంపెనీ చిట్టూరి శివరామకృష్ణ రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాథరావు తెలిపారు.ముందుగా ముఖ్య అతిథి ఆదర్శ స్కూల్లో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శన తిలకించి సభకు రావడంజరిగింది.సభను ఉద్దేశిస్తూ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనాథ రావు మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఆదర్శాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలు, ప్రతిభావంతులైన అధ్యాపక బృందం కలిగి ఉన్నారని ఆధునిక లేబరేటరీ సౌకర్యం విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయం కలిగి ఉన్నాయని వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. పూర్వ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రశంసించారు.డైరెక్టర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ సీనియర్స్ జూనియర్స్తో జరిగే ఇంట్రాక్షన్ జీవితంలో మర్చిపోలేనిదని వారి యొక్క అనుభవం మీకు ఎంతో ఉపయోగపడుతుందని వాళ్లతో గౌరవం ఇచ్చుకుచ్చుకునేటట్టు ఉండాలని సూచించారు.చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాల విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం తెలుపుతూ ఉంటారని నేడు మన కాలేజీకి వచ్చిన ముఖ్య అతిథి చిట్టూరి శివరామకృష్ణ గారి కుటుంబం ఫార్మసీరంగంలో సుమారు 100 సంవత్సరాలు వారి కుటుంబానికి అనుభవం ఉందని అటువంటి వ్యక్తి నేటి కార్యక్రమాలు రావడం ఇక్కడున్న విద్యార్థుల యొక్క అదృష్టమని తెలియజేశారు.ముఖ్య అతిథి విద్యార్థులను ఉద్దేశిస్తూ మీ యొక్క కల పెద్దదిగా ఉండాలని దాన్ని సాధించడానికి అహర్నిశలు ఇష్టపడాలని అలా ఇష్టపడిన వ్యక్తి చైర్మెన్ కనకరాజు అని కొనియాడారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వివి. సత్యనారాయణ ఘన నివాళి



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 6:**సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం,న్యాయం, వివిధ అవకాశాలు కల్పించేందుకు అఖండ కృషి చేసిన భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వివి. సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించా రు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ"బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్, వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహెూన్నత వ్యక్తి. ఆయన రచించిన రాజ్యాంగ మార్గదర్శకత్వంలోనే దేశ ప్రజాస్వామ్యం బలోపేతం అయింది. రిజర్వేషన్లు, సమాన హక్కులు ఇవన్నీ అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనం" అని అన్నారు.ప్రతి పౌరుడూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ సీతారాం, రేవిన్యూ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం, హెల్త్ వింగ్ మరియు కార్పొరేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం: కురసాల కన్నబాబు

**స్ఫూర్తిప్రదాత అంబేద్కర్: కురసాల కన్నబాబు**

**కరపలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు**



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు కరప మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవులంతా సమానంగా, స్వేచ్ఛగా జీవించాలన్న అంబేద్కర్ దార్శనికతను గుర్తు చేసుకుంటూ పలువురు నేతలు నివాళు లర్పించారు.?ఈ కార్యక్రమంలో వైసీపీ కాకినాడ రూరల్ ఇన్చార్జ్, మాజీమంత్రి కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, మండల పరిధిలోని వేములవాడ శివారు పోలినాటివారివీధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా, ప్రతికుటుంబాన్ని అభివృద్ధి చేయడమే ఆ పథకాల ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, మండల ఎస్సీ నాయకులు చిన్నం వెంకటేశ్వరరావు, మారెళ్ల వెంకటరమణ, సాదే లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని గ్రామ గ్రామాన అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండల అంబేద్కర్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి స్ఫూర్తిప్రదాత అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించారు. మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, మాజీ ఎంపీటీసీ జవ్వాది సతీష్ సహా పలువురు ప్రముఖులు ఈ నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలలో కూడా అధికారులు, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు.

## కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



**కాకినాడ జిల్లాస్టాఫ్ రిపోర్టర్ – పెన్ పవర్, డిసెంబర్ 6:** భారత రాజ్యాంగ నిర్మాత, సమ సమాజ స్థాపనకు జీవితమంతా పోరాడిన మహానుభావుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా,ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కాకినాడ టౌన్ టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు తదితర నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ, “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలు అజరామరం. పేద, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని దేశ చరిత్ర ఎప్పటికీ మరువదు,” అని అన్నారు.మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,పెంకే శ్రీనివాస్ బాబా, కొల్లబత్తుల అప్పారావు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు హక్కులు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన దూరదృష్టి వల్లే నేడు రిజర్వేషన్ వ్యవస్థ ద్వారా విద్య, ఉపాధి అవకాశాలు అందుతున్నాయని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో అంబటి చిన్న, తుమ్మల రమేష్, పలివెల రవి,చింతలపూడి రవి సహా పలువురు జిల్లా,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్-దేవరాజు



**తాడేపల్లిగూడెం/మండలంలోని పెంటపాడు,పెన్ పవర్ డిసెంబర్ 6**
భారతీయులు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పెంటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ దేవరాజు కొనియాడారు.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కళాశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలన్నారు.తెలుగు అధ్యాపకులు కూరపాటి శేషారావు మాట్లాడుతూ అంబేద్కర్ నవభారత నిర్మాతగా ప్రపంచ మేధావిగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు.ఆయన అంత గొప్ప మహానుభావుడు కాబట్టే దేశ విదేశాలలో ఆయన విగ్రహాలు పెట్టి దేవుడిలా కొనియాడుతున్నారన్నారు.అటువంటి వ్యక్తి మన దేశంలో పుట్టినందుకు మనమంతా గర్వించాలన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వంశీ మోహన్,రత్న కుమార్,శ్యామ్ కిరణ్,నాగపండు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు

## అచ్చుతాపురంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**కాకినాడ రూరల్, పెన్ పవర్,డిసెంబర్ 6:**కాకినాడ ఎస్.అచ్చుతాపురం ప్రాంతంలోని 47, 48వ వార్డుల్లో జై భీమ్ యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు తోకల ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూఅంబేద్కర్ గారి జీవితం, పోరాటం దేశానికి దిక్సూచిగా నిలిచిందని, ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు కుల, మతాలకు అతీతంగా సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. రిజర్వేషన్ల రక్షణ, జనగణలో కుల గణన, ఎస్సీ – ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ఎస్సీ కార్పొరేషన్ నిధుల పెంపు, ఇల్లు లేని పేదలకు భూమి కేటాయింపు వంటి డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే పంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల్లో అంబేద్కర్ వారసులు గెలుపొందేందుకు ఇప్పటి నుంచే సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోనాల కృష్ణ, లాయర్ ముఖేష్, టీ.అన్నవరం, చిన్ని, శ్రీను, కృష్ణ, బెన్ను, కప్పల రాజు, రాచపల్లి ప్రసాద్, నాగు, దుర్గా, టి.విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు



**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 06:** మహా విశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో సుమారు 20 లక్షల రూపాయలతో బీసీ రోడ్డు సచివాలయం ఎదురుగా సీసీ డ్రైనేజీ సిసి రోడ్డు వేయడం జరుగుతుంది 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఈ పనులు పరిశీలించారు . గాజువాకలో ఎప్పటినుండే ఉండే రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య లు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో ఈరోజు చాలా చక్కగా రోడ్లు డ్రైనేజీ పనులు అవుతున్నాయని గాజువాకలో ఎప్పటి నుండే ఉండే పెద్ద డ్రైనేజీ సమస్యలు కూడా తీరుతున్నాయని రఫీ అన్నారు. కార్యక్రమంలో వార్డు మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి మాజీ కౌన్సిలర్ లంకలత తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఆశ అంగన్వాడి స్కూల్ అధ్యక్షులు తాడి వరలక్ష్మి గాజువాక తెలుగుదేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షులు కోరుకొండ పద్మ మరియు కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ పరిశీలించిన టిడిపి శ్రేణులు



**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 06:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గములో వుడా రోడ్లో ఉన్న అన్నా క్యాంటీన్ ను టిడిపి నాయకులు సందర్శించారు. భోజనం విషయంలో ప్రతి ఒక్కరిని అడుగుతూ, సిబ్బందితో కూడా మాట్లాడటం జరిగింది, ప్రతి ఒక్క పేదవాడు కళ్ళల్లో 5 రూపాయలకు కడుపు నిండుగా మూడు పుటలు, పేదవాడు కడుపు నింపుతున్న ఈ కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ముద్దుబిడ్డ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ని, ప్రతి ఒక్కరూ ఆనందముతో పదికాలాలపాటు ఈ కూటమి ప్రభుత్వం ఉండాలని కోరుకుంటూ అన్నా క్యాంటీన్లో భోజనం చాలా రుచిగా ఉంది అంటూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 66వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోమాడ వాసు, సీరియల్ తెలుగుదేశం నాయకులు ఉపాధ్యక్షుడు నాయుడు పాల్గొన్నారు,

## డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన వైసీపీ శ్రేణులు



**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 06:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి విచ్చేసి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గొందేసి మహేశ్వర్ రెడ్డి, నక్క వెంకటరమణ, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజ, కొయ్య భారతి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, గొందేసి వెంకటరమణారెడ్డి, గంట్యాడ పైడి రాజు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్ , డాక్టర్ రాజారావు, అంజూరి దీపక్, కాకినాడ పరదేశి, సంపంగి ఈశ్వరరావు, కనితి వెంకట్రావు, అనపర్తి వెంకటరమణ, గేదెల మధుసూదన్ రెడ్డి, వంగలపూడి శ్రీను, ధనాల ఉమా, గొరుసు రామలక్ష్మి, ఇండి బిల్లి ప్రకాష్ , బల్లంకి నాగరాజు, నేలపాటి శ్యాంబాబు, సూరిబాబు, గొందేసి సుమన్ రెడ్డి, టేకేటి రాజు, పెద్దాడ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎం 3.0పై సర్పంచ్ రామకృష? వ్యాఖ్యలు హాస్యాస్పదం!

**టిడిపి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 6**:మెగా పీటీఎం 3.0 సమావేశాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామక ృష? చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని టిడిపి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితర ప్రజాప్రతినిధులు ఇప్పటికే మెగా పీటీఎం 3.0 కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారని, పూర్తి వివరాలు తెలియకుండానే ఉపాధ్యాయులను విమర్శించడం బాధాకరమని కొండలరావు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ఇలాంటి వ్యాఖ్యలతో తప్పుబట్టడం సరైంది కాదని ఆయన తెలిపారు.అన్ని పాఠశాలల యాజమాన్యాలు స్కూల్ కమిటీ, తల్లిదండ్రులను ప్రాధాన్యంగా ఆహ్వానించడం సహజమని, ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించారని, అందుబాటులో ఉన్న వారు సమావేశాలకు హాజరయ్యారని కొండలరావు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సర్పంచ్ రామక ృష? రాజకీయం చేయటం ఆయన ఇంగితానికే వదిలేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

## టిడిపి కార్యాలయంలో భారతరత్న అంబేద్కర్ కు ఘన నివాళులు



**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 06:**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, భారతదేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మాత్యులుగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా అంటరాని తనము, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసి నేటి నాయకులకు యువతకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో 71 వ వార్డు వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కాశి జాన్ రమేష్, గాజువాక నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షుడు తమిరే శివప్రసాదరావు, నాయకులు దొడ్డి వెంకట సత్యారావు, పోతిన వెంకటేశ్వరరావు,మహిళా ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ, గంతకోరు సత్యవతి, మాడిస వెంకట్రావు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గాజువాక ప్రభుత్వ పాఠశాలలో రక్తదాన శిబిరం

-చైతన్య మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల



**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 06**
జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్థానిక చైతన్య మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గాజువాక జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రకటనలు, పోస్టర్లు మరియు వ్యక్తిగత ప్రచారం ద్వారా అవగాహన కల్పించి రోటరీ బ్లడ్ సెంటర్ వారిచే నిపుణులైన డాక్టర్ల ద్వారా రక్తదాతలు ఆరోగ్యాన్ని ముందుగా పరీక్షించి రక్తాన్ని సేకరించారు. నడుపూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ పూలి లక్ష్మి సహకారంతో యూనిట్ టు వాలంటీర్లు కంటి పరీక్షలో మరియు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు రక్తపోటు, షుగర్,చూపు సమస్యలు ఉన్నవారికి ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వన్ పీ ఓ సంతోషి, యూనిట్ 2 పి. ఓ లక్ష్మి మరియు కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలింపు మహిళ అరెస్ట్

**మాదకద్రవ్యాలు వినియోగిస్తే చర్యలు తప్పవు ఎస్సై డి. రామ్ కూమార్**



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 6:** అక్రమంగా గంజాయి తరలిస్తున్న హబీబాఖాన్ అనే 50 ఏళ్ల మహిళను శుక్రవారం సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం కొత్త బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై డి. రామకుమార్ తెలిపారు. పక్క సమాచారంతో సిబ్బందితో దాడి చేయగా. మహారాష్ట్రలో చెందిన హబీబా ఖాన్ పట్టుబడింది అన్నారు. ఆమె నుంచి 7.23 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని 3.50 లక్షలు ఉంటుందన్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈమెపై తెలంగాణ రాష్ట్రాల్లో కూడా గంజాయి కేసులో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సత్య కిషోర్ మాట్లాడుతూ మండలంలోని మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ముఖ్యంగా యువత వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు. ఎవరికైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.